మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

www.ntnews.com
/ntdailyonline

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 19.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4+16/12 + 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14 +4+16/12 + 32 Pages Sunday supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 164 ‖ వెల (Price) రూ.8.00


షష్ఠి

ఆదివారం, సూర్యోదయం: 6-23, సూర్యాస్తమయం: 5-40. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి ఉదయం 7-24 వరకు, తదుపరి సప్తమి తెల్లవారుజామున 5-21 వరకు. నక్షత్రం: శ్రవణం రాత్రి 10-49. వర్జ్యం: రాత్రి 2-35 నుంచి తెల్లవారుజామున 4-06 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-14 నుంచి సాయంత్రం 4-53 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-08 నుంచి సాయంత్రం 4-53 వరకు. అమృతకాలం: పగలు 12-58 నుంచి పగలు 2-29 వరకు.

## ఫైనల్ ఫైట్



క్రికెట్ వరల్డ్‌కప్‌లో భారత్-ఆస్ట్రేలియా తుదిపోరు నేడే

మూడో టైటిల్‌పై టీమ్‌ఇండియా గురి

› 12



చేర్యాల సభలో సీఎం కేసీఆర్, అభ్యర్థి పల్లా



• చిందేసిన చేర్యాల

# రైతు బతుకు ఆగమే

## కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మూడు గంటలే కరెంటు

## దొంగరాత్రి సరఫరా.. 10 హెచ్‌పీ మోటర్ల భారం

## ధరణితోపాటే రైతుల భూమి హక్కులూ గాయబ్

## రికార్డుల్లోకి కౌలుదార్ల కాలమ్‌తో కొత్త వివాదాలు

### కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏమైతది?

*24 గంటల బదులు సాగుకు కరెంటు 3 గంటలే వస్తది.*

*ఆ కరెంటు వాడేందుకు ప్రతి రైతూ 10 హెచ్‌పీ మోటరు కొనాలి*

*అందుకోసం ఒక్కొక్కరూ జేబు నుంచి కనీసం 50 వేలు ఖర్చుపెట్టాలి.*

*10 హెచ్‌పీ మోటర్లకు ఎక్కువ కరెంటు అవసరం. అది దొరుకదు.*

*పెద్ద మోటర్లతో లోడ్ పెరిగి పంపిణీ వ్యవస్థ విచ్ఛిన్నమవుతుంది.*

*పంటలు ఎండిపోయి, దిగుబడి తగ్గి, సేద్యం నష్టాల్లోకి పోతుంది.*

*కౌలుదార్ల చట్టంతో, వారికి రైతులకు పంచాయితీ పుడుతుంది.*

*రైతుబంధు దుబారా అని దానికి కత్తెరపెట్టడం మొదలవుతది.*

*వచ్చే కొద్దిమొత్తం ఎవరికన్న దానిపై కొట్లాట మొదలవుతుంది.*

*పంటలు దెబ్బతిని, రైతుబంధూ రాక భూమి ధర పడిపోతుంది.*

*రాబడి లేక పెండ్లికో, రోగానికో, చదువుకో భూమి అమ్మాల్సి వస్తుంది.*

*లక్షలు పలికే భూమి, కొనేవాడు లేక అడ్డికి పావుసేరుకు పోతది.*

*కొన్నాళ్లకు రైతు తన భూమిలో తానే కూలీగా మారిపోతడు.*

*పదేండ్ల కిందటి దాకా తెలంగాణలో ఇదే కదా జరిగింది!*

*మోటర్లకు మీటర్లు పెట్టనందుకు రాష్ట్రానికి సాయం చేయనన్న బీజేపీ.. చివరకు మ్యానిఫెస్టోలో రైతుబంధును కూడా ఎత్తేసింది. సాగుకు మూడు గంటల కరెంటు చాలు అంటున్నారు పీసీసీ అధ్యక్షుడు. రైతులు 10 హెచ్‌పీ మోటరు కొనుక్కోవాలంటూ తాఖీదులు ఇస్తారు. రైతుబంధు దుబారా అంటున్నారు మాజీ పీసీసీ అధ్యక్షుడు. అధికారంలోకి వస్తే.. ధరణిని ఎత్తేసి, పాత పట్వారీ వ్యవస్థను తిరిగి తెస్తామని చెప్తున్నారు సీఎల్పీ లీడర్.*

*అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్.. తెలంగాణ రైతుపై కత్తిగట్టినయ్. కక్షగట్టినయ్. రెండు పార్టీల మాటలు.. మ్యానిఫెస్టోలు చూస్తే పొంచి ఉన్న ప్రమాదమేందో ఎవరికైనా అర్థమవుతుంది. పదేండ్లుగా నిశ్చింతగా ఉన్న రైతు గుండెల్లో ఈ ప్రకటనలు తీవ్ర అలజడి రేపుతున్నాయి. పొరపాటున కాంగ్రెస్‌కు అధికారం చిక్కితే రైతు బతుకు ఎంత కల్లోలం అవుతుందో నేతల ప్రకటనలే చెప్తున్నాయి.*

*రాష్ట్రంలో రైతు పరిస్థితి ఆగమయ్యే ప్రమాదం ముంచుకొస్తున్నది. కాంగ్రెస్‌కు ఒక్క ఓటు పడినా అంతే! కరెంటు 3 గంటలవుతుంది. దొంగోలె వచ్చే కరెంటు కోసం చేన్లకాడ చీకట్లో పాముకాటుకు గురయ్యే పాతరోజులు మళ్లొస్తయ్! రైతు నెత్తిన 10హెచ్‌పీ మోటర్ల భారం పడుతుంది. దుబారా అంటూ రైతుబంధుకు కత్తెర వేస్తారు. ధరణి ఎత్తేసి దళారీవ్యవస్థకు తలుపులు తెరుస్తారు. రైతుల భూమిహక్కు గాల్లో దీపంగా మారుతుంది. రైతులకూ కౌలుదార్లకూ మధ్య భూముల పంచాయితీలు మొదలవుతాయి. పచ్చని పల్లెల్లో మళ్లీ నెత్తురు పారుతుంది.*



నాడు పట్టాలను ఇష్టారీతిన మార్చిన దళారులు

నేడు ధరణితో రైతుల భూమి హక్కులకు భద్రత

పాతరోజుల్ని గ్యారెంటీగా తెస్తానంటున్న కాంగ్రెస్

అదే జరిగితే రైతు గుండెలపై నిత్య కుంపట్లే

హైదరాబాద్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ): రైతు తనకున్న భూమినే నమ్ముకొని బతుకుతాడు. ఆ భూమి భద్రంగా ఉన్నప్పుడే ఆ కుటుంబానికి భరోసా.. ఆ భూమిలో పంట బాగా పండినప్పుడే ఆ ఇంట్లో పండగ. ఎవుసం సాగాలంటే ఎలపట-దాపట ఎద్దులు ఎంత ముఖ్యమో.. రైతు బతుకు సాఫీగా సాగాలంటే సరిపడా కరెంటు- భూమి హక్కులు అంతే ముఖ్యం. పదేండ్ల కిందటి వరకు రైతుల జీవితాలు ఆగమై కునారిల్లిపోవడానికి కారణం ఇవే.. పదేండ్లుగా అన్నదాతలు గుండెమీద చెయ్యి వేసుకొని, కంటి నిండా నిద్రపోతూ, గౌరవంగా బతకడానికి కారణం ఈ కరెంటు, భూమి హక్కుల భద్రతే. ఇప్పుడిప్పుడే అప్పులు లేకుండా.. ఆదాయం కండ్ల చూస్తున్న మన జీవితాలను మళ్లా ఆగం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కాలనాగు మాదిరిగా ఎదురుచూస్తున్నది. పదేండ్లుగా పండుగగా మారిన వ్యవసాయాన్ని అధోగతి పాలు చేసేందుకు కత్తి పట్టుకొని సిద్ధంగా ఉన్నది. నాడు ఎట్లున్నదో గుర్తుచేసుకొని.. నేడు ఎట్లున్నదో విశ్లేషించుకొని.. రేపు ఎట్లయితదో ఒక్కసారి › 5వ పేజీలో

# ఇవి ఎన్నికలు కావు బతుకు పోరాటం

## తెలివితో ఓటేస్తేనే తెలివైన ప్రభుత్వం వస్తది

## మోసపోతే తెలంగాణ మళ్లీ గోసపడుడే: కేసీఆర్

- మళ్లా పైరవీల, దళారుల రాజ్యం కావాల్నా?
- 3 గంటల కరెంటుతో చీకట్ల పాలవుదామా?
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 2వేల పింఛన్ ఇస్తున్నట్టు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా
- కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై కుట్రలు చేస్తున్నయ్
- ఉద్యమం చేసిందెవడు..? ఆంధ్రోళ్ల బూట్లు మోసిందెవడు? తుపాకీ ఎక్కుపెట్టిందెవడు?
- మొరిగే పిచ్చి కుక్కల్ని పట్టించుకుంటమా?
- పిండం ఎవరికి పెట్టాలో ప్రజలే నిర్ణయిస్తరు
- చేర్యాల ప్రజాఆశీర్వాద సభలో కేసీఆర్

› 2

- రైఫిల్‌రెడ్డికి సిగ్గుందా?

*మొన్న జనగామలో మొరిగిపోయిన కుక్క ఏం చేసిందో తెలుసా? తెలంగాణ ఉద్యమం చేసేటోడు ఎవడని రైఫిల్ పట్టుకుని కరీంనగర్ మీదకు పోయిండు. ఆ రోజు నుంచి వాడి పేరును ప్రజలే రైఫిల్‌రెడ్డి అని పెట్టిన్రు. వీళ్లు ఇయ్యాల మాట్లాడడానికి సిగ్గుండాలె కదా? నువ్వు ఆంధ్రోళ్ల బూట్లు మోసుకుంట ఉన్నోడివి.. తెలంగాణ కోసం పేగులు తెగేదాకా కొట్లాడిన ఉద్యమకారులను, నాయకత్వం వహించి, ఆమరణ దీక్షకు దిగిన కేసీఆర్‌ను తిడతా అంటే మర్యాదనా? కేసీఆర్‌కు పిండం పెట్టాలంటడు. ఎవరికి పిండం పెట్టాలో ప్రజలే నిర్ణయించాలి.*

*- సీఎం కేసీఆర్*




సృజనాత్మక చిత్రీకరణ. షరతులు వర్తిస్తాయి. గార్గ్ ఆర్ మరియు ఇతరులు. ఇంట్ జె రెప్రొడ్ కాంట్రాసెప్ట్ అబ్స్టెట్ గైనెకోల్. 2018 జూన్; 7(6) 2222-2225. 30 ఏళ్ళు పైబడిన మహిళలకు వర్తిస్తుంది. *అన్నీ అపోలో క్లినిక్‌లు మరియు అపోలో డైగ్నోస్టిక్ సెంటర్‌లలో వాక్-ఇన్ పరీక్షలకు వర్తిస్తుంది. ఇంటి వద్ద నమూనా సేకరణ కోసం అదనంగా 50 రూపాయలు ఛార్జ్ చేయబడుతుంది. ధరలు నగరాలని బట్టి మారవచ్చు. చక్కెర జోడించబడలేదు. షుగర్ సుక్రోజ్‌ని సూచిస్తుంది, సహజంగా సంభవించే గ్లూకోజ్‌లను కలిగి ఉంటుంది Offer valid from 15th Nov 2023 to 31st Dec 2023.

ఇందులో ఏసీసల్ఫేమ్ పొటాషియం ఉంటుంది. పిల్లలు, గర్భిణీ లేదా పాలిచ్చే స్త్రీలకు సిఫారసు చేయబడలేదు. | నాన్-కేలోరిక్ స్వీట్నర్‌ను కలిగి ఉంటుంది.


## బీజేపీకి ఓటేస్తే పెట్రోల్ రేటు తగ్గిస్తాం!

**రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు ప్రధాని మోదీ హామీ**

**ప్రజల బాధ ఇప్పుడు గుర్తొచ్చిందా అంటూ విమర్శల వెల్లువ**

› 11

**జుమ్లాలపై నెటిజన్ల చురకలు**


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE · Vencobb CHICKEN · Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 68 per dozen | 87 | 158 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 109 | 180 |

Conditions Apply. Issued in the interest of consumers




# కాంగ్రెస్ కట్టల కుట్రలు!

## ఓటర్లను కొనేందుకు 7.4 కోట్లు

ఖమ్మం తరలిస్తుండగా పోలీసు తనిఖీల్లో పట్టివేత

అప్పా జంక్షన్‌లో దొరికిన పొంగులేటి అనుచరులు

ఆరు కార్ల కాన్వాయ్‌లో భారీగా నగదు తరలింపు

కార్లన్నీ పొంగులేటి బంధువులయేనని నిర్ధారణ

అడ్డదారిలో గెలిచేందుకు హస్తం పార్టీ కుట్ర › 4

రంగంలోకి దిగిన ఐటీ.. 'శ్రీనిధి'లో సోదాలు

**బీఆర్ఎస్ కార్యకర్తలపై**

# కాంగ్రెస్ కత్తిపోట్లు



ముగ్గురిని పొడిచిన హస్తం పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు

ఒకరి పరిస్థితి విషమం.. నిజామాబాద్‌కు తరలింపు › 4

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని గండివేట్‌లో తీవ్ర ఉద్రిక్తత

## ముందు ఎమ్మెల్యేగా గెలువ్.. తర్వాత సీఎం సంగతి!

రేవంత్‌కు మాజీ ఎమ్మెల్యే గుర్నాథరెడ్డి చురకలు

కొడంగల్‌లో జనం రాకపోవడంపై వ్యాఖ్యలు › 11